వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్

వేగవంతంగా రీసర్వే పనులు

జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు పుట్టపర్తి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రీసర్వే ప్రక్రియ, ఎఫ్‌ఒఎల్ఆర్, మ్యుటేషన్స్, వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ తదితర అంశాలపై తహసీల్దార్లు, మండల, విలేజ్ సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రీసర్వేలో భాగంగా రెండవ విడతలో ఎంపిక చేసిన 128 గ్రామాల్లో చేపట్టిన రీసర్వే ప్రక్రియను ఎంపిక చేసిన సమయంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక చేసిన గ్రామాల్లో గ్రౌండ్ టు థింగ్, విలేజ్ సర్వేయర్ డేటా ఎంట్రీ, వెక్టొరైజేషన్, గ్రౌండ్ వ్యాలిడేషన్, డిఎల్ఆర్ ప్రక్రియ, 13వ నోటిఫికేషన్ విడుదల చేయడం, ఫైనల్ ఆర్ఒఆర్ ప్రక్రియలను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో గ్రౌండ్ టు థింగ్ తర్వాత వెక్టైరైజేషన్ వేగంగా చేపట్టాలని, డిఎల్ఆర్ (డ్రాఫ్ ల్యాండ్ రిజిస్టర్)ను కూడా త్వరగా పూర్తి చేసేలా చూడాలన్నారు. ఆయా గ్రామాల్లో జూన్, జూలై నెలలకు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో తప్పకుండా చేరుకోవాలని, ఈ విషయమై తహశీల్దార్లు, మండల, విలేజ్ సర్వేయర్లు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. నిర్దేశించిన సమయంలోపు రీ సర్వేను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మొదటి విడతలో భాగంగా రీసర్వే పూర్తయిన మూడు గ్రామాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైందని, ఆయా గ్రామాల్లో సకాలంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. మ్యుటేషన్స్ దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ కొండయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రామకష్ణ, జిల్లా రిజిస్ట్రార్ కృష్ణకుమారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బాలాజీ పాల్గొన్నారు.

ఫీజుల ఫీవర్

విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యింది. వేసవి సెలవులు ముగియడంతో పిల్లలు పాఠశాలల బాట పట్టారు. కొత్త సంవత్సరంలో వారికి కావాల్సిన పుస్తకాలు, యూనిఫాం తదితర విద్యా సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడే తల్లిదండ్రులకు అసలు కష్టాలు మొదలయ్యాయి. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది. పాఠశాలలు ప్రారంభానికి నెల రోజుల ముందు నుంచే పుస్తకాల కొనుగోలు, ఫీజులపై ఆయా పాఠశాలల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. ఈ మేరకు గత వారం రోజులుగా విద్యా సామగ్రి అమ్మకాలు ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్నాయి. ప్రయివేటు యాజమాన్యాలు తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. వేలాది రూపాయలు కట్టాల్సి రావడంతో పేద, మధ్య తరగతి తల్లిదండ్రుల జూన్ నెల బడ్జెట్ తడిసిమోపడవుతోంది.

- ◆ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలల దోపిడీ
- ◆ పుస్తకాలు యూనిఫాం పేరుతో వసూలు
- ◆ తమ వద్దే అన్నీ కొనాలని హుకూం
- ◆ ఏది కొనాలన్నా వేలల్లోనే..!

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని పట్టణాల్లోనూ ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు ఉన్నాయి. టెక్నో, ఈసిలబస్, ఐపిఎల్ తదితర పేర్లతో క్యాంపస్‌లను నిర్వహిస్తున్నారు. తమ పాఠశాలలో అత్యుత్తమ విద్యా బోధన అందిస్తున్నామని చెప్పి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. నర్సరీ, ఎల్‌కెజి, యుకెజీకే రూ.30 నుంచి రూ.50 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ ఫీజు, పుస్తకాలు, యూనిఫాం తదితరం దీనికి అదనం. తమ పిల్లలు బాగా చదువుకోవాలన్న ఆశతో తల్లిదండ్రులు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడే వారిని కార్పొరేట్ యాజమాన్యం దోపిడీ చేస్తోంది. పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, యూనిఫాం తదితర అన్ని రకాల విద్యా సామగ్రి తమ వద్దే కొనాలంటూ ప్రయివేటు యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్నాయి. యూనిఫాం బయట రూ.800 ధర ఉంటే అదే కార్పొరేట్ పాఠశాలలో రూ.1500 నుంచి రూ.2000 వరకు వసూలు చేస్తున్నాయి. వీటి నాణ్యత కూడా అంతంత మాత్రంగానే ఉంటోంది. పుస్తకాలు కూడా వారి చెప్పిందే ధరగా ఉంటోంది. అనంతపురంలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో 4వ తరగతి చదవే విద్యార్థుల పాఠ్య పుస్తకాలు రూ.7 వేలు, 5వ తరగతి చదివే విద్యార్థి పుస్తకాలు రూ.8 వేల వరకు వసూలు చేస్తున్నారు. అందులో ఉన్న పుస్తకాలను పరిశీలిస్తే అన్నీ కూడా నోటు పుస్తకాలు ఉంటున్నాయి. బయట మార్కెట్లో ఈ నోటు పుస్తకాలు సగం ధరకే లభిస్తాయి. పెన్సిల్ దగ్గర నుంచి టెక్స్ట్‌బుక్ వరకు అన్నీ మా వద్దే కొనాలంటూ కార్పొరేట్, ప్రయివేటు యాజమాన్యం ఒత్తిడి చేయడంతో తల్లిదండ్రులు చేసేది లేక అధిక ధరలని తెలిసినా వాటిని కొనుగోలు చేయక తప్పడం లేదు. ప్రస్తుతం ఏ ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలను పరిశీలించిన అక్కడ పుస్తకాల వ్యాపార కేంద్రాలు కన్పిస్తాయి. కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు తెలివిగా పుస్తక విక్రయశాలను పాఠశాలకు సమీపంలోని ఓ ప్రయివేటు గదిలో ఏర్పాటు చేసుకుని విక్రయిస్తున్నాయి. పాఠశాలలో పుస్తకాలకు సంబంధించిన ఫీజును చెల్లించి, ఈ రసీదును పుస్తకాలు విక్రయిస్తున్న చోటుకు తీసుకెళ్తే అక్కడ వాటిని అందించేలా ఏర్పాటు చేసుకున్నారు.

ఎడాపెడా ఫీజుల పెంపు

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులకు అడ్డూఅదుపు లేదనే చెప్పాలి. ఎల్‌కెజి స్థాయికే రూ.30 వేలు(హాస్టల్ లేకుండా) వసూలు చేస్తున్నారు. హాస్టల్‌తో కలిపి అయితే ఈ ఫీజులు లక్షల్లో ఉంటున్నాయి. పాఠశాలల్లో పిలల్ని చేర్పించేందుకు ఉపయోగించే అడ్మిషన్ ఫామ్‌కు సైతం రూ.500 వరకు వసూలు చేస్తున్నారంటే ప్రయివేటు దోపిడీ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, స్పోర్ట్స్ ఫీజు, స్పెషల్ ఫీజు, కల్చరల్ ఫీజు ఇలా అనే పేర్లతో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణలో అధికారుల నియంత్రణ లేకపోవడంతో ప్రయివేటు దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రయివేటు పాఠశాలలకు సంబంధించి యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఫీజుల విషయంలో ఈ కమిటీ నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి కమిటీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏ కార్పొరేట్ పాఠశాలలోనూ లేనట్లు తెలుస్తోంది. ఫీజుల నియంత్రణ విషయంలో అధికారులు నామమాత్రపు చర్యలు కూడా తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

పెరిగిన జూన్ బడ్జెట్

విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటాయి. జూన్ నెల అనగానే ఫీజుల భారాల గుర్తుకొచ్చి వారికి టెన్షన్ మొదలవుతుంది. ప్రస్తుతం తల్లిదండ్రుల పరిస్థితి ఇలాగే ఉంది. ఏడాదికేడాది ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు పెంచేసి తల్లిదండ్రులపై భారాలను మోపేస్తున్నాయి. పదో తరగతి విద్యార్థుల వరకు ప్రతి ఏడాది ఏదో రూపంలో కార్పొరేట్ పాఠశాలలు రూ.2వేలకు తక్కువ కాకుండా అదనంగా తల్లిదండ్రుల నుంచి ఫీజులను కట్టించుకుంటున్నాయి. ఇదేమని తల్లిదండ్రులు అడిగితే సంబంధం లేని సమాధానం చెబుతున్నారు. పిల్లల్ని చదివించాలన్న తాపత్రయంతో చేసేదేమీ లేక వేలాది రూపాయలను ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలకు చెల్లించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యను వ్యాపారంగా మార్చేశారు..!

విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే 2023-24కు సంబంధించి కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహించాయి. విద్యార్థుల తల్లితండ్రుల నుంచి లక్షలాది రూపాయలను ఫీజులు రూపంలో వసూలు చేస్తున్నాయి. పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాం తదిర పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.5500 నుంచి రూ.18,500 వరకు వసూలు చేస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పుస్తకాలు పాఠశాలలో విక్రయించరాదని ఉన్నప్పటికీ ఈ చట్టాన్ని భేఖాతరు చేస్తూ విచ్చలవిడిగా వ్యాపారం చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం పేరుతో ప్రతి పాఠశాలలో నిర్దేశిత ఫీజులు నిర్ణయించినప్పటికీ ఆ నిబంధనలను తుంగలోకి తొక్కి విద్యా వ్యాపారం చేస్తున్నారు. ఈ విషయాలన్నీ తెలిసినా విద్యా శాఖ అధికారులు ప్రేక్షక పాత్రకే పరిమితం అయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారులు దీనిపై స్పందించాలి.

బాబావలి,
ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి.

జెఎన్‌టియులో ముగిసిన ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-,అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని అధ్యాపకులకు ఉద్యోగోన్నతుల కోసం మంగళవారం రెండోరోజు ఇంటర్వ్యూలు ఉపకులపతి రంగజనార్ధన అధ్యక్షత కొనసాగాయి. అసోసియేట్ ప్రొఫెసర్ల నుంచి ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫిసర్ నుంచి అసోసియేట్ ప్రొఫిసర్లుగా ఉద్యోగోన్నతి కోసం కెరియర్ అడ్వాన్స్ మెంట్ స్కీం కింద ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో కెమికల్ విభాగం అసోసియేట్ ప్రొఫిసర్ నుంచి ప్రొఫిసర్‌గా ఒకరు, మ్యాథ్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫిసర్ నుంచి అసోసియేట్ ప్రొఫిసర్‌గా ఒకరు, ఇంగ్లీష్ విభాగం అసిస్టెంట్ ప్రొఫిసర్ నుంచి అసోసియేట్ ప్రొఫిసర్‌గా ఇద్దరు, ఫిజిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫసర్ నుంచి అసోసియేట్ ప్రొఫసర్‌గా ఒకరు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఇంటర్వ్యూలు మంగళవారంతో ముగిశాయని విసి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సి.శశిధర్, అకడమిక్ డైరెక్టర్ వి.సుమలత, ఇంటర్వ్యూల ప్యానల్స్ సభ్యులు పాల్గొన్నారు.

సచివాలయం బోర్డుపై మారని జిల్లా పేరు

ప్రజాశక్తి మడకశిర

సచివాలయం బోర్డులో అనంతపురం జిల్లా పేరు

కొత్తగా జిల్లా ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు జిల్లా పేరు మార్చని అధికారులు ఎంతోమంది ఉన్నారు. మడకశిర నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండలం బసవనపల్లి సచివాలయంలో ఇంతవరకు జిల్లా పేరును అధికారులు మార్చకపోవడం విడ్డూరంగా ఉంది. ఈ మండలం సత్యసాయి జిల్లాలో భాగమై సంవత్సరం గడుస్తున్నా కూడా ఇంతవరకు సత్యసాయి జిల్లాలోని బసవనపల్లి సచివాలయంలో నేటికీ అనంతపురం జిల్లా పేరే దర్శనమిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నూతన జిల్లాపేరు బోర్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

మాతా,శిశు మరణాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

సత్య సాయి జిల్లాలో జరుగుతున్న మాతా శిశు మరణాల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తతో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్వీ కృష్ణారెడ్డి ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో మాతా శిశు మరణాల పై మంగళవారం సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ మాతృ మారణాలు రామగిరి ధర్మవరం మండలంలో ఒకటి చొప్పున, శిశుమరణాలు, సోమందేపల్లి మండలంలో -2 గాండ్ల పెంట మండలంలో - 2, ధర్మవరం మండలంలో - 1, రామగిరి మండలంలో - 1, బత్తల పల్లి - 1 మొత్తం 7 శిశు మరణాలు 2 మాత మరణాలు సంభవించాయన్నారు. ఈకేసులకి సంబంధించి వాటి లోపాలను వెతికి సరిచేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఒ డాక్టర్ కృష్ణయ్య, డిసిహెచ్ఎస్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్, డాక్టర్ సెల్వియా, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతకు కృషి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

పట్టణ పరిశుభ్రతకు అందరూ కృషిచేయాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న సూచించారు. మంగళవారం ఉదయం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్, బ్రాహ్మణవీధి, అంజుమన్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైనేజీలను పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, అదేవిధంగా కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా చూడాలని అన్నారు. సచివాలయ శానిటరీ సెక్రటరీలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని డ్రైనేజీని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శేషన్న

మంత్రికి అసమ్మతి సెగ

◆ వ్యతిరేక వర్గీయుల ప్రత్యేక సమావేశం ◆ సొంతపార్టీవారిపై అక్రమ కేసులంటూ ఆరోపణ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే , రాష్ట్రస్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్‌కు సొంతపార్టీలోనే అసమ్మతి సెగ చుట్టుకుంది. మంగళవారం నాడు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయతిప్పేస్వామి స్వగృహం వద్ద నియోజకవర్గం పరిధిలోని మంత్రి వ్యతిరేక వర్గీయులు ప్రత్యేక సమవేశం ఏర్పాటు చేశారు. వైసిపి సీనియర్ నాయకులు దొణస్వామి, ములకనూరు తిమ్మరాయుడు, నారాయణపురం వెంకటేశులు, దొడగట్ట కిష్టప్ప, గూబనపల్లి భాస్కర్‌రెడ్డి, రేవన్న, గోళ్లసూరి, ఒంటిమిద్ది ఎర్రిస్వామి, హులికల్లు తిమ్మప్పలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత నాలుగేళ్లుగా మంత్రి నిర్వాకంపై తీవ్రస్థాయిలో వారు ఆరోపణలు చేశారు. పార్టీనే నమ్ముకుని గత కొన్నేళ్లుగా సేవ చేస్తున్న నాయకులను అణచివేస్తూ అక్రమ కేసులు బనాయించారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డిని సిఎం చేయాలన్న తపనతో ఉషాశ్రీచరణ్‌ను గెలిపించామన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తాను రఘువీరారెడికి సహకరించానని, మంత్రి అదిష్టానానికి ఫిర్యాదు చేయడంలో వాస్తవం లేదని బోయతిప్పేస్వామి స్పష్టం చేశారు. ఈ విషయం పై తాను నమ్మే దైవం మంజునాథస్వామి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమానానికి సిద్దం అన్నారు. ఇటీవల జరిగిన గడగడపకూ విజయోత్సవ సభలో స్థానిక నాయకులు ఏఒక్కరినీ మంత్రి పట్టించుకోలేదని అసమ్మతి నేతలు తెలిపారు. ముఖ్య నాయకులను కనీసం స్టేజ్‌పైకి కూడా పిలవకుండా అవమానించారన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు నాయకులు, కార్యకర్తలు స్థానికులకే మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి అధిష్టానం ఉషాశ్రీచరణ్‌కు టికెట్ ఇస్తే సహకరించే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఆమెకు కాకుండా ఎవరికి టికెట్టు ఇచ్చినా వారి గెలుపు కోసం పని చేస్తామని తెలియజేశారు. మంత్రి తీరుపై అదిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. నియోజకవర్గ పరశీలకుడిగా ఎంఆర్‌సి రెడ్డి ఉన్నప్పటికీ ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తల మనోభావాలను తెలుసుకోకుండా ఏపక్షకంగా వ్యవహరిస్తూ మంత్రికి వంత పాడుతున్నారని తెలిపారు.

బోయ తిప్పేస్వామి నివాసంలో సమావేశం అయిన మంత్రి ఉషశ్రీ చరణ్ వ్యతిరేక వర్గీయులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణంలోనిఅగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు నాయకులు, కార్మికులు కోరారు. ఈమేరకు వారు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్ కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 నెలలుగా కాంట్రాక్ట కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందన్నారు. ఇప్పటికైనా వెంటనే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని పిఎఫ్ వివరాలు స్లిప్పులు సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిఎల్. నరసింహులు, నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, ఫైరోజ్, గంగప్ప, విజయలక్ష్మి, శారద, ఫాతిమా లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఉద్యోగులు తమ సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని ఆర్టీసీ కదిరి డిపో మేనేజరు బి.మైనోద్దీన్ అన్నారు. మంగళవారం కదిరి డిపో గ్యారేజీలో నిర్వహించిన మే-2023 ఆదర్శఉద్యోగుల అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. మే-23 మాసంలో సమిష్టికృషితో, అంకితభావంతో పనిచేయడం వల్లకదిరి డిపో కండక్టరు గోపినాథ్, లక్ష్మీనరసమ్మ, గంగాధర్ లకు ఉత్తమ కండక్టర్ల అవార్డులు దక్కాయని అన్నారు. అదే విధంగా ఇంధన పొదుపులో అత్యుత్తమ ప్రతిభ చూపిన శ్రీరాం నాయక్, గంగారాం అవార్డులకు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు హరిమోహన్, రామక్రిష్ణ, స్టోర్ సూపర్‌వైజరు నబీరసూల్, ట్రాఫిక్ సూపర్‌వైజర్లు నాగసుబ్బయ్య, రమణ, సిబ్బంది ఆర్‌జి.నాయక్, శ్రీనివాసులు, యాకూబ్ ఖాన్, సోము, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

రివార్డు అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు

సీమలో యువగళం పాదయాత్ర చారిత్రాత్మకం

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాయలసీమలో చారిత్రాత్మకమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బద్వేలు నియోజకవర్గం పరిధిలో నుంచి రాయలసీమ పాదయాత్ర ముగించుకొని ఉమ్మడి నెల్లూరు జిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా పల్లెతోపాటు టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి, పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తదితరులు లోకేష్ కు ఘనంగా వీడ్కోలు పలికినట్లు పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో 124 రోజులు పాటు, 124 రోజులు పాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాలు 108 మండలాలు 943 గ్రామాల మీదుగా 1587 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన లోకేష్ సీమప్రజల కష్టాలు గమనించి మిషన్ రాయలసీమను ప్రకటించారని పల్లె గుర్తు చేశారు. మిగతా ప్రాంతాల్లో కూడా పాదయాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

యువగళం పాదయాత్రలో 'పల్లె' తోపాటు టిడిపి నాయకులు

హెచ్‌ఎమ్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

హెచ్‌ఎంకు సన్మానం

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రధానోపాధ్యాయుడు రాఘవేంద్రను 1999-2000 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు మంగళవారం సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గతంలో గణిత శాస్త్రం ఉపాధ్యాయునిగా ఇదే పాఠశాలలో విధులు నిర్వహించే రాఘవేంద్ర మాస్టారు 23 సంవత్సరాల తర్వాత ప్రధానోపాధ్యాయుడిగా ఈ పాఠశాలకు రావడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు బాబ్జాన్, వడ్డిపేట ఆది, కుతుబుద్దీన్, ఖాదర్ బాషా, మురళీమోహన్, వెంకటరవి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి

ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదలి ఆకర్షణ పేరుతో వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ జూనియర్ కళాశాలపై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. నారాయణ జూనియర్ కళాశాలలో వసూలు చేస్తున్న అధిక ఫీజులకు వ్యతిరేకంగా మంగళవారం కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతు పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఒక్క కోర్సును పెట్టి ఆ కోర్సు ఆకర్షిణీయమైన పేర్లను పెట్టి విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఇంటర్‌లో ఎంపిసితో పాటు జెఈఈ, జెడ్ఎఫ్-2, ఎంసెట్‌లకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని చెప్పి రూ.35వేల నుంచి 50వేల రూపాయల వరకు అదనంగా ఫీజులను వసూలు చేస్తున్నారన్నారు. దీంతో పాటు కళాశాలలోనే పుస్తకాలను కొనాలన్న నిబంధనలు విధించి దానికి అదనంగా రూ.8వేలు వసూలు చేస్తు విద్యను వ్యాపారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద ఎత్తున దోపిడి చేస్తు కళాశాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించడం లేదన్నారు. సైకిల్ స్టాండ్, క్రీడా మైదానం సైతం లేదన్నారు. నిబంధనలు పాటించని కళాశాలపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైన ఆర్ఐఒ వెంటనే కళాశాలను తనిఖీ చేసి కళాశాల అనుమతులను రద్దు చేయక పోతే ఆర్ఐఒ కార్యాలయాన్ని ముట్టిడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయచంద్ర, చంద్రశేఖర్, హర్ష కుమార్, మహేష్, భగత్, అభి, వినోద్, నిశాంత్, గోవర్ధన్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నత భవిష్యత్తే జగనన్న లక్ష్యం : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థుల ఉన్నత భవిష్యత్తే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. హిందూపురం రూరల్ మండలం బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక ద్వారా జెవికె కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు జగనన్న ప్రవేశపెట్టిన పథకాల వల్ల పేద విద్యార్థులు భారం లేకుండా చదువు కొనసాగించే అవకాశం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యార్థుల కోసం అందిస్తున్న పథకాల్లో జగనన్న విద్యా కానుక కూడా ఒకటన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లలో 3 జతల యూనిఫారాలు (క్లాత్), ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, ఒక సెట్ పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ వంటివి ఇవ్వడంతో పాటు యూనిఫామ్ కుట్టించుకునేందుకు మూడు జతలకి రూ.120 చొప్పున తల్లుల అకౌంట్‌కే నేరుగా డబ్బులు జమ చేస్తున్నారన్నారు. అదే విధంగా నాడు- నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను తీర్చిదిద్దడమే కాకుండా గోరుముద్ద పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. వై ఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన మార్పులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సంఖ్య పెరిగి సీట్లు లేవు అని బోర్డులు ఏర్పాటు చేసే స్థాయికి చేరాయని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయి కి చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగభూషణం, స్థానిక సర్పంచి భాగ్యమ్మ మూర్తి, ఎంపీటీసీలు కవితమ్మ, జగనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చెర్మన్, పురుషోత్తం రెడ్డి, సర్పంచి ఆనంద్, నాయకులు బసప్ప, మల్లేష్, డాక్టర్ ఫక్రుద్దీన్, ఎంపిడిఒ నరేంద్ర, ఎంఇఒ గంగప్పతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఇక్బాల్

తాగునీటికి ఇబ్బందులు

మడకశిర : పట్టణంలోని మారుతినగర్‌వాసులు 15 రోజులుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మోటార్లు చెడిపోయి వారం వారం గడుస్తున్నా సంబంధిత అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో నీటి కోసం ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ట్యాంకర్ కు 400 రూపాయల నుండి 600 రూపాయల వరకు తీసుకుంటున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రతి నెల పన్నులు మాత్రం ముక్కుపిండి వసూలు చేస్తున్న పాలకులు, అధికారులు తమ సమస్యను పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పన్నుల వసూళ్లలో ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంలో చూపడం లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తమ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆకాలనీవాసులు కోరుతున్నారు.

'స్పేస్' విద్యార్థులకు రాష్ట్ర ర్యాంకులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలలో కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి లోని స్పేస్ విద్యార్థులు రాష్ట్ర ర్యాంకులు సాధించారు. ఎంపీసీలో నాఫియా 462 మార్కులతో స్టేట్‌ర్యాంకు సాధించింది. గాయత్రి 436, కెఎస్ అజ్రా 435, బి. రుమాన 432 , మిథ్లి గౌడ్ 422, అతిమ 415, మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో మ్యాథ్యుల్ కుమార్ 440/422 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది.

నూతన విద్యావిధానంతో డిగ్రీ విద్య

ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి

ప్రజాశక్తి-హిందూపురం

నూతన విద్యా విధానంతో డిగ్రీ విద్యను కళాశాలలో ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె నూతన విద్యావిధానం-2020, నూతన కోర్సులపై మాట్లాడారు. డిగ్రీ కళాశాలకు ఎనిమిది సింగిల్ మేజర్ కోర్సులను కేటాయిస్తూ ఉన్నత విద్యామండలి కమిషనర్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. నూతన జాతీయ విధానం ద్వారా 2023-24 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో అన్ని డిగ్రీ కళాశాలల్లో ప్రధాన సబ్జెక్టుల స్థానంలో ఒకే సబ్జెక్ట్ అంశంగా సింగిల్ మేజర్ డిగ్రీ కోర్సులు అమలులోకి రానున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎన్ఎస్‌పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బిఎలో మేజర్ సబ్జెక్ట్ పొలిటికల్ సైన్సు, మైనర్ సబ్జెక్ట్‌గా హిస్టరీ లేదా ఎకనామిక్స్, మేజర్ సబ్జెక్ట్ అడ్వాన్స్ ఉర్దూ, మైనర్ సబ్జెక్ట్ హిస్టరీ (ఉర్దూ) ఉన్నాయన్నారు. బికాం జనరల్లో మేజర్ సబ్జెక్ట్‌గా కామర్స్, మైనర్ సబ్జెక్ట్‌గా కంప్యూటర్ అప్లికేషన్స్, బికాం (సీఏ) లో మేజర్ సబ్జెక్ట్‌గా కంప్యూటర్ అప్లికేషన్స్, మైనర్ సబ్జెక్ట్‌గా ఎకనామిక్స్, బీఎస్సీలో మేజర్ సబ్జెక్ట్‌గా కంప్యూటర్ సైన్స్, మైనర్ సబ్జెక్ట్‌గా ఫిజిక్స్ లేదా మాథమాటిక్స్, మేజర్ సబ్జెక్ట్‌గా మాథమాటిక్స్, మైనర్ సబ్జెక్ట్ గా కంప్యూటర్ సైన్స్ మేజర్ సబ్జెక్ట్‌గా కెమిస్ట్రీ, మైనర్ సబ్జెక్ట్స్‌గా ఫిజిక్స్ లేదా బోటనీ లేదా జువాలజీ, మేజర్ సబ్జెక్ట్ జువాలజీ, మైనర్ సబ్జెస్ బోటనీ లేదా కెమిస్ట్రీ తీసుకోవచ్చునన్నారు. ఇవేకాకుండా మల్టీడిసిప్లినరీ కోర్సులు, నైపుణ్యాభివృద్ధి అంశాలు కూడా చదవాల్సి ఉందన్నారు. తప్పనిసరిగా 8 నెలల ఇంటర్ షిప్ పూర్తి చేయాలన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీ పూర్తి చేస్తే పోస్ట్ గ్రాడ్యుయేషన్లో రెండో ఏడాదిలో నేరుగా ప్రవేశం పొందవచ్చునన్నారు. మూడేళ్ల తర్వాత సాధారణ డిగ్రీతో నిష్క్రమణకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విధానాల ద్వారా విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవడంతో పాటు అవకాశాలు మెరుగుపరుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ నెల 19 నుంచి డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు కళాశాలలోని హెల్ప్‌లైన్ సెంటర్ ఫోన్ నంబర్లు 9704575721, 9866876245 కు సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ తిరుమలమ్మ, ఆధ్యాపకులు శ్రీలక్ష్మీ యశోభారాణి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలను వెల్లడిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కుల్లాయప్ప నాయక్

శిక్షణలో నైపుణ్యాలు మెరుగవ్వాలి

ప్రజాశక్తి-హిందూపురం

ఎంఎల్‌హెచ్‌పిలు, సిహెచ్ఐలు శిక్షణలో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, ఉత్తమ సేవలందించాలని జిల్లా ఆరోగ్య కార్యక్రమాల పర్యవేక్షణాధికారి కుల్లాయప్ప నాయక్ సూచించారు. స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రిలో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ శిక్షణా కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు, సిహెచ్ఐలకు జరుగుతున్న శిక్షణను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిలో ఇష్టపడి పనిచేసినప్పుడే మెరుగైన సేవలు అందించగలమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలనే ఉద్దేశంతో శిక్షణ ఇస్తోందన్నారు. వైద్యులు అందుబాటులో లేనప్పుడు అత్యవసర పరిస్థితులలో రోగులకు మనోధైర్యాన్ని కల్పించి, ఆపదల నుంచి కాపాడాలన్నారు. శిక్షణ సమయంలో కుక్కకాటు, పాము కాటు, యాక్సిడెంట్లు, ఇతరులు ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రజలను ఎలా కాపాడాలనే దానిపై తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకుని మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, నోడల్ అధికారులు వనప్ప, రెడ్డికుమార్ రెడ్డి, శిక్షకులు సవిత, అమర ప్రియ, రాధిక, వనజ తదితరులు పాల్గొన్నారు.

రేపు 'అనంత' ఆణిముత్యాలకు సన్మానం

ఉరవకొండ : 2022-23లో పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కు లు సాధించిన విద్యార్థులకు ఈ నెల 15వ తేదీ పట్టణంలోని సెంట్రల్ హైస్కూల్ ప్రాంగణం లో సన్మానం చేస్తున్నట్లు ఎంఇఒ ఈశ్వరప్ప మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు, వజ్రకరూరు, ఉరవకొండ, కూడేరు, బెళగుప్ప మండలాల్లో విద్యనభ్యసించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను సన్మానిస్తున్నట్లు తెలిపారు.

19న చేనేత సమస్యలపై కలెక్టరేట్ ముందు ధర్నా

ప్రజాశక్తి - అనంతపురం

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19వ తేదీ కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పామిశెట్టి గోవిందు మంగళవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. వ్యవసా యం తర్వాత అతిపెద్దదైన చేనేత రంగం నేడు పాలకవర్గాల ప్రతికూల విధానాలకు బలైపోతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకృత, ఆర్థిక విధానాల వల్ల సంక్షోభం ఎదుర్కొంటున్నారు. చేనేతకు కేటాయించిన రిజర్వేషన్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో చేనేత కార్మిక సంఘాలు సమిష్టిగా ఉద్యమాన్ని సాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, మధు, పురుషోత్తం, రామంజి, కతి లింగప్ప, నాగరాజు, నారాయణస్వామి, ఫరూక్, మోహన్, తదితరులు పాల్గొన్నారు

అవకాగహన కల్పిస్తున్న అధికారులు

రాగి పంట సాగు విస్తీర్ణం పెంపుపై అవగాహన

ప్రజాశక్తి - పెనుకొండ

మండలంలోని గోనిపేట, కోనాపురం రైతు భరోసా కేంద్రాలలో రాగి పంట సాగు విస్తీర్ణం పెంపుపై మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వనరుల కేంద్రం ఎడిఎలు విద్యావతి, సనావుల్లా మాట్లాడుతూ తక్కువ పంట కాలం, తక్కువ చీడపీడల బెడద, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి ఇచ్చే ఇంద్రావతి రకం రాగి పంటను సాగు చేయాలన్నారు. విత్తనం 4 కిలోల పాకెట్ 50శాతం రాయితీతో 139 రూపాయలకే ప్రభుత్వం రైతులకు అందజేస్తోందన్నారు. వచ్చిన దిగుబడిని ప్రభుత్వమే క్వింటాలుకు 3864 రూపాయల మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాగిపంట సాగుకు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎఇఒ అశోక్ కుమార్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది భారతి, అఖిల, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు లేక పాఠశాలలు వెలవెల

ప్రజాశక్తి మడకశిర

పాఠశాలలు పున: ప్రారంభించి మూడు రోజులు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో ఆయా పాఠశాలలు వెలవెలబోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో కొంతవరకు విద్యార్థులు హాజరు అవుతున్నా హాస్టల్, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో విద్యార్థుల హాజరుశాతం తక్కువగా ఉంది. నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం కేవలం ఐదుగురు విద్యార్థులు మాత్రమే హాజరు అయ్యారు. అయితే వారు కూడా పాఠశాల తరగతులు పూర్తి అయిన తర్వాత తమ ఇళ్లకు వెళ్లిపోయారు. ఎండలు అధికంగా ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపడానికి జంకుతున్నట్లు తెలుస్తోంది.

విద్యార్థులు లేక బోసిపోయిన కెజిబివి

కౌలుకు ఆలయ భూములు వేలం

ఉరవకొండ : పెన్న అహోబిలంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధిం చి మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో ఉన్న 418.89 ఎకరాల భూములను కౌలుకు సాగు చేసుకోవడానికి మంగళవారం దేవస్థానం ఆవరణలో ఆలయ అధికారులు వేలం పాట నిర్వహించారు. ఇందులో 6.02 ఎకరాలకు 12 మంది డిపాజిట్లు కట్టి వేలంలో పాల్గొని భూములు దక్కించుకున్నారు. 6.02 ఎకరాలకు గానూ మునుపటి కంటే రూ. 3,150 ఆదాయం పెరిగిందని ఆలయ కార్యానిర్వహణ అధికారి కె.విజయకుమార్ తెలిపారు. అలాగే 14వ తేదీ మోపిడి గ్రామంలో ఉన్న ఆలయ భూములకు వేలం పాట నిర్వహిస్తామని ఈవో తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి తాడిపత్రి గ్రూపు దేవాలయాల ఈఓ ఎం. సుబ్రహ్మణ్యం, సిబ్బంది దీపక్, నాగేంద్ర, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడులను అరికట్టాలి

ఉరవకొండ : ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన విడపనకల్లు మండల తహశీల్దార్ ఈరమ్మను ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కేంగూరి ఎర్రిస్వామి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కాల నీల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, చైతన్య పరిచే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ ఈరమ్మను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కరకముక్కల తిప్పయ్య, అల్లెప్ప,లక్ష్మమ్మ, వీరేశ్, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పాఠశాలలు.. పూర్తికాని నాడు-నేడు పనులు

నార్పల : వేసవి సెలవుల అనంతరం సోమవారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల లు పున:ప్రారంభమైనా నాడు-నేడు పనులు మాత్రం పూర్తికాలేదన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. మండలంలో 25 పాఠశాలల్లో రూ. 6 కోట్ల నిధులతో నాడు-నేడు పనుల కింద తరగతి గదుల నిర్మాణం, వంట గదులు, డైనింగ్ హాళ్లు, తదితర పనులు జరుగుతున్నా యి. ఆయా పనులను వేసవి సెలవులకు ముందే పూర్తిచేయాలని అధికారులు గుత్తేదారులను ఆదేశించినా పూర్తి చేయలేదు. దీంతో మరోసారి అధికారులు వేసవి సెలవులు పూర్తయ్యే లోపు అన్ని పాఠశాలల్లో ఎట్టి పరిస్థితుల్లో ఆయా పనులు పూర్తి చేయాలని గడువు విధించారు. అయినా నేటికీ పనులు పూర్తి కాలేదు. దీనిపై గుత్తేదారులు మాట్లాడుతూ చేసిన పనులకి బిల్లులు సరిగా రావడం లేదని, ఇంతవరకు చేసిన పనులకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టామని పేర్కొంటున్నారు. అధికారులు పనులు పూర్తి చేయడానికి గడువు విధించిన విధంగానే బిల్లులు కూడా మంజూరు చేయాలని కోరుతున్నారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి సాధ్యమైనంత త్వరగా నాడు-నేడు పనులను పూర్తి చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

చెరువులో పడి మహిళ మృతి

అమరాపురం : మండలకేంద్రానికి చెందిన మహిళ చెరువులో పడి ఆత్మహత్య చేసుకుంది. గ్రామంలోని మెయిన్ బజార్ లో నివాసం ఉంటున్న శ్రీనివాసురావు భార్య లలితమ్మ (52) అనారోగ్యసమస్యతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో జీవితంపై విరక్తి చెందిన లలితమ్మ మంగళవారం చెరువులో పడి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ రామాంజినేయులు తెలిపారు.

పేకాటస్థావరంపై దాడులు

లేపాక్షి : మండలం పరిధిలోని కంచిసముద్రం పంచాయతీ మామిడిమాకులపల్లి గ్రామ శివారులో సోమవారం రాత్రి నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై స్థానిక ఎస్ఐ మునీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా 12మంది పేకాట ఆడుతుండగా వారిలో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగిలినవారు పారిపోయారు. పేకాట స్థావరంలో ఉన్న రూ. 10, 300 నగదు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొన్నట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ప్రజా సమస్యల పరిష్కారానికే 'గడపగడపకూ మన ప్రభుత్వం'

గోరంట్ల రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికే గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని చేపడుతున్నామని పెనుగొండ ఎమ్మెల్యే శంకరనారాయణ పేర్కొన్నారు. మంగళవారం గోరంట్ల మండలం, వానవోలు గ్రామంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీలా మూర్తి,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాతూరి శంకరరెడ్డి, సర్పంచి శ్రీరాములు, ఉపసర్పంచి బుల్లెట్ బాబు, సింగిల్ విండో అధ్యక్షుడు రాజేంద్రనాథ్ స్వామి తదితరులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలివ్వాలి

కొత్తచెరువు : అర్హులందరికీ ఇళ్లపట్టాలు ఇవ్వాలని సిపిఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపాన పేదల ఇళ్ల స్థలాల కోసం భూమిని ఆక్రమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చి గృహాలు నిర్మించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. కొత్తచెరువు రెవెన్యూ పొలంలో 483 సర్వే నెంబర్‌లో పదుల ఎకరాల బీడు భూములు ఉన్నాయన్నారు. ఈ భూముల ఆక్రమించి పేదలకు పంచటానికి నిరుపేదలతో పాటు ప్రజాసంఘాలు పాల్గొంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, గంగాధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజేంద్రప్రసాద్, ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ మధు నాయక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మధు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల ఏర్పాటుకు వేలంపాట

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని బత్తలపల్లి గ్రామం ధర్మవరం - గోరంట్ల ప్రధాన రహదారిలో గల గంటల మారెమ్మ ఆలయంలో దుకాణాల నిర్వహణకు ఆలయ కమిటీసభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేలంపాటను మంగళవారం నిర్వహించారు. ఈ వేలంలో వచ్చిన డబ్బును ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

జ్యోతుల ఉత్సవం

హిందూపురం : పట్టణంలోని కోట్నూరులో మంగళవారం శ్రీ సప్పలమ్మ జ్యోతుల మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు జ్యోతులతో పెద్ద ఎత్తున ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి వచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు, డాక్టర్ సురేంద్ర, రాష్ట్ర కార్యదర్శి కొల్లకుంట అంజన్నప్ప, పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్‌కుమార్, స్థానిక నాయకులు చంద్రశేఖర్, నాగభూషణం, అశ్వర్ధ, క్రిష్టప్ప, అనిల్, రామాంజి, రాజు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు వైసిపి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

గాండ్లపెంట : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం జగనన్న విద్య కానుక కిట్లను పంపిణీ చేశారు. ఎంఇఒ కృష్ణానాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి జగన్మోహన్, జెడ్పీటీసీ అమరావతి, వైసీపీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు ఉపాధాయులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, జెడ్పీటీసీ తిరుమల సేవినాయక్ చేతుల మీదుగా విద్యార్థులకు జగనన్న విద్య కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాఘవేంద్ర , సుబ్బిరెడ్డి, సర్పంచి లక్ష్మీదేవి చెన్నరాయుడు, నారాయణస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూములు కబ్జా చేయడం తగదు

ధర్మవరం టౌన్ : వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులపై దాడులు చేయడం, వారి భూములను కబ్జాలు చేయడం పరిపాటిగా మారిందని టీడీపీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రేగాటిపల్లి వరదరాజులు ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 15 సంవత్సరాల క్రితం సాగుచేసిన మామిడిచెట్లను స్థానిక అధికారపార్టీ నాయకుల అండతో కొందరు జేసీబీతో తొలగించారని విమర్శించారు. దళిత రైతుకు రెవిన్యూ అధికారులు న్యాయం చేయలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజలతో మమేకం అయ్యేందుకే 'కాఫీవిత్‌మెన్'

చిలమత్తూరు : ప్రజలతో మమేకమై శాంతి భద్రతలను పరిరక్షించడం, నేరప్రవృత్తిని తగ్గించడం కోసమే 'కాఫీ విత్ మెన్' ప్రధాన లక్ష్యమని ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సచివాలయ మహిళా పోలీసులతో సమన్వయం చేస్తూ కాఫీ విత్ మెన్ కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులలో వారి వారి సచివాలయాల పరిధిలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. గ్రామాల్లో చట్టంపై అవగాహన పెంచే దిశగా ప్రజలతో మామేకమై ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

కదిరి టౌన్ : నల్లచెరువు మండలం తలమర్లవాండ్లపల్లి గ్రామం ఉప్పార్లపల్లిలోని ఆర్డీటీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ ఆలయ అభివృద్ధికి వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ విరాళం అందజేశారు. వైసిపి నాయకులు రామ్‌కిషోర్ రెడ్డి ద్వారా విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున , వాలంటీర్ మహేంద్ర, జేపి ఆంజనేయులు, పెద్ద వెంకటరమణ , నారాయణప్ప, లక్ష్మన్న, రమణ, అంజేనేయులు తదితరులు పాల్గొన్నారు,

విరాళం అందజేస్తున్న దృశ్యం